ఎమ్మెల్యే పట్నం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 30 : పట్టణంలోని 12వార్డుకు చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోనేరు సాయప్ప, తోగాపూర్ ఆనంతయ్య, నర్సింహులు సోమవారం హైదరాబాద్‌లో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోనేరు సాయిలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వరప్రసాద్ తదితరులు కోస్గిలో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌నర్సింహులు, ప్యాట గోపి, మైపాల్, వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు మేలు

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి

ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 30: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూస్తుందని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని 9వ వార్డులోని పళ్ల దళితవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్ మహేశ్, నారాయణమ్మ, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, బుల్లెట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్లు అమ్ముకునే పార్టీ

- అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని తాకట్టు పెడ్తరు
- సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం సాధ్యం
- ఎస్.రాజేందర్‌రెడ్డి గెలుపు ఖాయం
- మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

కోయిలకొండ, అక్టోబర్ 30: కాంగ్రెస్ టికెట్లు అమ్ముకునే పార్టీ అని, అవకాశం ఇస్తే తెలంగాణను డిల్లీలో తాకట్టు పెడ్తారని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. సోమవారం కోయిలకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తోడు దొంగలని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమయ్యాయని, ఆయన సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నారాయణపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ తరపున నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేస్తానని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ మండల నాయకులు ఎర్రశేఖర్‌ను సన్మానించారు. సమావేశంలో పేట బీఆర్ఎస్ సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీ.కృష్ణయ్య, నాయకులు సయ్యద్ షమీం, కోఅప్షన్ ఖాజా, రాజ్‌కుమార్, మోదీపూర్‌రవి, శ్రీనివాస్‌రెడ్డి, భీంరెడ్డి, మల్లయ్య, కృష్ణయ్యయాదవ్, నారాయణగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, మాదవులు, శ్యాం,లక్కిగౌడ్, శివగౌడ్, వాసు, సత్యయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపిద్దాం

దామరగిద్ద, అక్టోబర్ 30: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ముదిరాజ్‌లకు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప ఇంట్లో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముదిరాజ్‌లంతా కలిసి కట్టుగా ఉండి ఎస్.ఆర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. 50 శాతంపైగా ఉన్న మనం ఎస్.ఆర్‌రెడ్డికి మద్దతినిచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ శ్రీహర్ష

సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆర్డీవో కార్యాలయాన్ని ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గం పరిధిలో ఆర్డీవో కార్యాలయంలో నవంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొన సాగుతుందన్నారు. బారికెడ్లు ఏర్పాట్లు చేయాలని, 200 మీటర్ల దూరంలో ఎవరినీ అనుమతించరాదన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ ఐడీ కార్డు వినియోగించాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీత, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కాళికామాతకు ప్రత్యేక పూజలు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 30: పట్టణంలోని పళ్లలోని కాళికామాత ఆలయంలో సోమవారం విశ్వకర్మ కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్టును ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమాభిషేకం, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ కులస్థులు నాగేందర్, కాళప్ప, నరేశ్, శివరాజ్, బస్వరాజ్, సౌభాగ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పు వినియోగంపై అవగాహన

దామరగిద్ద, అక్టోబర్ 30: మండంల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్‌లో సోమ వారం ఆశా కార్యకర్తలు విద్యార్థులకు ఉప్పు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్న ఉప్పును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు నీలి కవిత, పత్తి వెంకటమ్మ, ఉపాధ్యాయులు శంభులింగం, మధ్యాహ్న భోజన నిర్వహకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



జాజాపూర్‌లో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 30: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 3,6,8,12,13,15,18 వార్డుల్లో కౌన్సిలర్ గురులింగం, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ జగదీశ్, సీనియర్ నాయకులు కార్తీక్, శివరాంరెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రత్యేక పూజలు

నారాయణపేట, రూరల్ 30: ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలంటూ పేట మండలం జాజాపూర్‌లో గ్రామ యువకులు నారాయణరెడ్డి అధ్వర్యంలో ఆంజనేయ స్వామి, చౌడేశ్వరీ మాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాములు, కార్యదర్శి రవీందర్‌గౌడ్, రైతు బంధు సమితి సభ్యుడు కోట్ల జగ న్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ శేఖర్, ఉపసర్పంచ్ వెంకటప్ప, వార్డు సభ్యులు నారాయణరావు, సాయిలు, నాయకులు కన్కప్ప, తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో...

ధన్వాడలో..

ధన్వాడ అక్టోబర్ 30: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఎం.వెంకట్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సోమ వారం మండలంలోని గున్ముక్ల, కిష్టాపూర్, కొండాపూర్ ,గోటూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్ర మంలో నాయకులు చంద్రశేఖర్, చంద్రప్ప, కపడయ్య, నారాయణరెడ్డి, చిట్టెం అమరేందర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రావు, సచిన్ పాల్గొన్నారు.

కోయిలకొండలో...

కోయిల్‌కొండ మండలంలో...

కోయిలకొండ, అక్టోబర్ 30: బీఆర్ఎస్ నాయకులు గిరిధారి నాగయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కనాయపల్లి, గార్లపాడ్, అభంగపట్నంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు మాధవిరెడ్డి, ఆంజనేయులు, హన్మంతు, మాజీ సర్పంచులు వెంకటేశ్, శ్రీహరి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపాదరావు, హన్మంతు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'పట్నం'కు మద్దతుగా..

కోస్గి, అక్టోబర్ 30 : మున్సిపల్ పరిధిలోని 11 వార్డులో సోమవారం కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వ హిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలేశ్, మాస్టర్ శ్రీని వాస్, నాయకులు వెంకటేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోస్గిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూర్‌లో...

మద్దూర్ (కొత్తపల్లి), అక్టోబర్ 30: మండలంలోని దోరేపల్లి, రేణివట్ల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, కరుణకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటప్ప, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.లాలు, శేఖర్, రమేశ్ మొగులప్ప, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్ మండలంలో...